

భూగర్భ జల సంరక్షణ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న మధ్యప్రదేశ్ ఇంజినీర్లు

## జేఎన్‌టీయూను సందర్శించిన మధ్యప్రదేశ్ ఇంజినీర్ల బృందం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన 33 మంది ఇంజినీర్ల బృందం జేఎన్‌టీయూను మంగళవారం సందర్శించింది. భూగర్భ జలాల రీచార్జ్ టెక్నిక్స్-మెయింటెనెన్స్ శిక్షణ నిమిత్తం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాకు వచ్చిన మధ్యప్రదేశ్ ఇంజినీర్లు జేఎన్‌టీయూ క్యాంపస్‌లోని కృత్రిమ భూగర్భ జలాల రీచార్జ్ నిర్మాణ క్షేత్రాలను పరిశీలించారు. జేఎన్‌టీయూ వాటర్ రిసోర్సెస్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎంవీఎస్ఎస్ గిరిధర్ సారథ్యంలో.. క్యాంపస్‌లో నిర్మించిన రీచార్జ్ నిర్మాణాల్లోని సాంకేతిక అంశాలను వివరించారు. మధ్యప్రదేశ్‌లోని రాజీవ్ గాంధీ మిషన్ ఫర్ వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ స్పాన్సర్‌షిప్‌తో ఆ రాష్ట్రానికి చెందిన ఇంజనీర్లు తమ శిక్షణలో భాగంగా

# జేఎన్‌టీయూలో ఘనంగా ఐఈఈఈ దినోత్సవం



కార్యక్రమంలో పాల్గొన్న ఎలక్ట్రికల్ విభాగం ఆచార్యులు, విద్యార్థులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీలోని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో మంగళవారం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్(ఐఈఈఈ) దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూకే మాజీ ఉపకులపతి తులసీరాందాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఐఈఈఈ సంస్థలో సభ్యత్వం కలిగిన ఇంజనీర్లకు ప్రపంచవ్యాప్తంగా నెట్‌వర్కింగ్ అవకాశాలు, సాంకేతిక వనరులను పొందవచ్చని, సభ్యత్వం వల్ల విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో ఐఈఈఈ స్టూడెంట్ చాప్టర్ సలహాదారు

# విద్యార్థులకు 'ఆర్టీఐ' పాఠాలు

- వర్సిటీలు, కాలేజీల్లో వారం రోజులపాటు అవగాహన వారోత్సవాలు
- వీసీలు, రిజిస్ట్రార్లతో ఉన్నత విద్యామండలి చైర్మన్ జూమ్ మీటింగ్



వీసీలతో జూమ్ సమావేశం నిర్వహిస్తున్న బాలకిష్టారెడ్డి

సాక్షి, హైదరాబాద్ : విద్యార్థులను మేల్కొలిపేందుకు ఉన్నత విద్యామండలి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. సమాచార హక్కు చట్టంపై ఉన్నత విద్యా సంస్థల్లో అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తోంది. విశ్వవిద్యాలయాల వైస్ చాన్స్‌లర్లు, రిజిస్ట్రార్లతో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి మంగళవారం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఆర్టీఐ చట్టంపై సమగ్ర అవగాహనను కల్పించేందుకు అన్ని సంస్థలూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. చట్టం ఉద్దేశాలు, సమాచార హక్కు చట్టం ప్రయోజనాలు, దీనికింద వేయాల్సిన ప్రశ్నలు, వేయకూడని ప్రశ్నలపై యువతకు వివరించాలని సూచించారు. దీనిపై ప్రతీ కాలేజీ చేపడుతున్న కార్యక్రమాలపై నివేదిక ఇవ్వాలన్నారు. యూనివర్సిటీలు, విద్యా సంస్థలకు ఆయన కొన్ని మార్గదర్శకాలను పంపారు.

## ఎందుకీ కార్యక్రమం ?

ప్రశ్నించే తత్వం యువతలో తగ్గుతోందని ఇటీవల కొన్ని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. అవినీతి జరుగుతోందని తెలిసినా, వాటి మూలాలను తెలుసుకోవ డంలో విఫలమవుతున్నారు. అధికారి సమాచారం ఇవ్వని పక్షంలో ట్రిబ్యునల్‌కు వెళ్లడంపై యువత ఆసక్తి చూపడం లేదు. గ్రాడ్యుయేషన్ చేసిన యువతే సమా చార హక్కు చట్టంపై అవగాహన కోల్పోవడం వల్ల సమాజానికి నష్టం జరుగు తుందని ప్రభుత్వం భావించింది. దీన్ని దృష్టిలో ఉంచుకొని గ్రాడ్యుయేషన్ స్థాయి విద్యార్థులను ఆర్టీఐలోని విలువైన సెక్షన్లపై బలమైన అవగాహన కల్పించాలని ప్రభుత్వం సూచించింది. ఈ బాధ్యతను ప్రభుత్వం బాలకిష్టారెడ్డికి అప్పగించింది. దీన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన కార్యాచరణ రూపొం

# ఏఐతో.. గుత్తాధిపత్యం

సాక్షి, న్యూఢిల్లీ: కృత్రిమ మేధ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఏఐ) సాంకేతికత వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తోంది. అదేసమయంలో పెను ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయని కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) హెచ్చరించింది. ఏఐ, దాని ప్రభావంపై మార్కెట్ అధ్యయనం నిర్వహించిన సీసీఐ, గత నెలలో ఇందుకు సంబంధించి నివేదికను విడుదల చేసింది. ఏఐ మార్కెట్‌లో కొన్ని బడా టెక్నాలజీ సంస్థల ఆధిపత్యం పెరుగుతోందని, ఇది భవిష్యత్తులో గుత్తాధిపత్యానికి దారితీసి, ఆరోగ్యకరమైన పోటీని దెబ్బ తీస్తుందని ఈ నివేదిక తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అల్గారిథమ్‌ల ద్వారా రహస్య కుమ్మక్కు, ధరల వివక్ష, స్టార్టప్‌లకు అడ్డంకులు వంటి అనేక సవాళ్లను ఈ నివేదిక వెలుగులోకి తెచ్చింది. ప్రపంచవ్యాప్తంగా ఏఐ మార్కెట్ 2020లో 93.24 బిలియన్ డాలర్ల నుంచి 2024 నాటికి 186.43 బిలియన్ డాలర్లకు చేరుకుంది. భారతదేశంలో ఏఐ మార్కెట్ పరిమాణం 2020లో 3.20 బిలియన్ డాలర్లుండగా 2024 నాటికి 6.05 బిలియన్ డాలర్లకు పెరిగింది. 2031 నాటికి ఇది 31.94 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. ఈ గణాంకాలు ఏఐ ప్రాముఖ్యతను స్పష్టం చేస్తున్నాయి.

## బడా సంస్థల చేతుల్లోనే భవిష్యత్తు..

- అల్గారిథమ్‌ల ద్వారా కుమ్మక్కు
- ధరల వివక్షతో మార్కెట్‌కు ముప్పు..
- భారత్‌లో విస్తరిస్తున్న ఏఐ సామ్రాజ్యం
- అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరించిన కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా నివేదిక




## ప్రవేశానికి అడ్డంకులు.. స్టార్టప్‌లకు సవాళ్లు

ఏఐ రంగంలోకి కొత్తగా ప్రవేశించాలనుకునే స్టార్టప్‌లకు అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయని సీసీఐ అధ్యయనంలో వెల్లడైంది. స్టార్టప్‌లు ఎదుర్కొంటున్న ప్రధాన అడ్డంకుల్లో 68% మంది డేటా లభ్యత అతిపెద్ద అడ్డంకిగా పేర్కొన్నారు. అత్యుత్తమ ఏఐ మోడల్స్ అభివృద్ధికి భారీ మొత్తంలో నాణ్యమైన డేటా అవసరం, కానీ అది బడా సంస్థల వద్దే పోగుపడి ఉంది. 61% మంది క్లౌడ్ సేవలు అత్యంత ఖరీదైనవిగా మారాయని తెలపడం ఇందుకు ఉదాహరణ. 61% మంది నైపుణ్యం కలిగిన ఉద్యోగులు దొరకడం కష్టంగా ఉందని చెప్పారు. 68% మంది నిపుణులు సులభంగా అందుబాటులో లేరని అభిప్రాయపడ్డారు. 59% మంది కంప్యూటింగ్ సౌకర్యాల ఖర్చు అడ్డంకిగా భావించారు. 56% మంది స్టార్టప్‌లు నిధులు సమీకరించడం పెద్ద సవాలుగా ఉందని తెలిపారు. సర్వే ప్రకారం, 83% స్టార్టప్‌లు సొంత నిధులతోనే నడుస్తున్నాయి. తదుపరి దశ నిధులు పొందడం చాలా కష్టంగా ఉందని 50% మంది పేర్కొన్నారు. ఈ అడ్డంకుల వల్ల ఆవిష్కరణలు తగ్గి, మార్కెట్‌లో పోటీతత్వం నీరుగారిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సవాళ్లను ఎదుర్కొని, ఏఐ రంగంలో ఆరోగ్యకరమైన పోటీ వాతావరణాన్ని సృష్టించేందుకు సీసీఐ తన నివేదికలో పలు కీలక సూచనలతో ఒక కార్యాచరణ ప్రణాళికను ప్రతిపాదించింది. అందులోని అంశాలివీ...

**స్వీయ-తనిఖీ :** ఏఐ వ్యవస్థలను వినియోగించే సంస్థలు, తమ అల్గారిథమ్‌లు పోటీ చట్టాలకు విరుద్ధంగా పనిచేయకుండా చూసేందుకు స్వీయ-తనిఖీ విధానాన్ని పాటించాలి. ఇందుకు ఒక మార్గదర్శక పత్రాన్ని సీసీఐ జతచేసింది.

**పారదర్శకత:** ఏఐ ఆధారిత నిర్ణయాల విషయంలో కంపెనీలు పారదర్శకతను పాటించాలి. ఏఐని ఏ ఉద్దేశంతో వాడుతున్నారో వినియోగదారులకు స్పష్టంగా తెలియజేయాలి.

**అవగాహన కార్యక్రమాలు:** ఏఐ, పోటీ చట్టాలపై వాటాదారులందరికీ అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సులు, వర్క్‌షాపులు నిర్వహిస్తుంది.

**అడ్డంకుల తొలగింపు:** స్టార్టప్‌లకు అవసరమైన కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలు, నాణ్యమైన డేటా అందుబాటులోకి తెచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించింది.

**నియంత్రణ సంస్థల మధ్య సమన్వయం:** ఏఐకి సంబంధించిన అంశాలు బహుళ నియంత్రణ సంస్థల పరిధిలోకి వస్తున్నందున, వాటి మధ్య సమన్వయం కోసం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవాలని సీసీఐ భావిస్తోంది.

**అంతర్జాతీయ సహకారం:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న కాంపిటీషన్ ఏజెన్సీలతో కలిసి పనిచేయడం ద్వారా అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులను అందిపుచ్చుకోవాలని నిర్ణయించింది.

**మొత్తమ్మీద ఏఐ సాంకేతికతను ప్రోత్సహిస్తూనే, మార్కెట్‌లో గుత్తాధిపత్య ధోరణులను అరికట్టి, చిన్న సంస్థలు, స్టార్టప్‌లు కూడా రాణించేందుకు సమాన అవకాశాలు కల్పించేలా పటిష్టమైన నియంత్రణ యంత్రాంగాన్ని రూపొందించాల్సిన అవసరముందని సీసీఐ స్పష్టం చేసింది.**

### బడా కంపెనీలదే పెత్తనం

సీసీఐ నివేదిక ప్రకారం, ఏఐ పర్యావరణ వ్యవస్థను (ఏఐ ఎకో సిస్టం) కొన్ని పొరలుగా (ఏఐ స్టాక్) విభజించారు. ఇందులో డేటా, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (క్లౌడ్ కంప్యూటింగ్, చిప్స్), డెవలప్‌మెంట్ (అల్గారిథమ్స్, ఫౌండేషన్ మోడల్స్) వంటి కీలకమైన ప్రాథమిక (అప్‌స్ట్రీమ్) పొరలు ఉన్నాయి. ఈ కీలకమైన రంగాల్లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్), గూగుల్, మైక్రోసాఫ్ట్ అజూర్, ఎన్విడియా వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలదే పూర్తి ఆధిపత్యం. మనదేశంలోని దాదాపు 67% స్టార్టప్‌లు కేవలం ఏఐ అప్లికేషన్లను అభివృద్ధి చేసే (డౌన్‌స్ట్రీమ్) స్థాయిలోనే పనిచేస్తున్నాయి. ఇవి తమ కార్యకలాపాల కోసం పూర్తిగా ఈ బడా సంస్థల క్లౌడ్ సేవలు, టెక్నాలజీలపైనే ఆధారపడి ఉన్నాయి. ఇది మార్కెట్‌లో తీవ్ర అసమానతలకు దారితీస్తోందని నివేదిక పేర్కొంది.

### మార్కెట్‌ను శాసించే అల్గారిథమ్స్

ఏఐ రాకతో మార్కెట్‌లో పోటీతత్వం స్వరూపమే మారిపోతోంది. ముఖ్యంగా, ధరలను నిర్ణయించే అల్గారిథమ్‌ల వాడకం పెరగడం పెను సవాలుగా మారింది. సీసీఐ నివేదిక ప్రకారం, అల్గారిథమ్‌ల ద్వారా కంపెనీలు రహస్యంగా కుమ్మక్కయ్యే (అల్గారిథమ్ కొల్యూషన్) ప్రమాదం పొంచి ఉంది. మనుషుల ప్రమేయం లేకుండానే, అల్గారిథమ్‌లు ఒకదానికొకటి సంకేతాలు పంపుకుంటూ ధరలను కృత్రిమంగా పెంచే అవకాశం ఉంది. ఈ నివేదిక కోసం సర్వే చేసిన స్టార్టప్‌లలో 37% మంది అల్గారిథమిక్ కుమ్మక్కుపై ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికాలో 'టాప్‌కిన్స్' కేసు, యూకేలో 'ట్రాడ్/జీబీ ఐ' కేసు వంటివి ఇందుకు నిదర్శనాలని నివేదిక ఉదహరించింది. అంతేకాకుండా, వినియోగదారుడి కొనుగోలు శక్తి, ప్రవర్తనను బట్టి ఒక్కొక్కరికి ఒక్కో ధరను చూపే 'ధరల వివక్ష' కూడా పెరిగిపోతోందని, దీనిపై 32% స్టార్టప్‌లు ఆందోళన చెందాయని సర్వేలో తేలింది.

# మధ్యప్రదేశ్ బృందం ఇంకుడుగుంతల సంద

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: మధ్యప్రదేశ్‌కు చెందిన 33 మందితో కూడిన బృందం మంగళవారం జేఎన్‌టీయూలోని ఇంకుడు గుంతలను సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్ ఫర్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.వి.ఎస్.ఎస్.గిరిధర్ ఇంకుడుగుంతల ప్రాధాన్యతను బృందం సభ్యులకు వివరించారు. భూగర్భ జలాల వృద్ధి గురించి చెప్పారు.



ఇంకుడుగుంత ప్రాధా
వివరిస్తున్న గిరిధ

# బీఫార్మసీ కౌన్సెలింగ్ ప్రారంభం



ధ్రువపత్రాలు పరిశీలిస్తున్న ఉద్యోగులు

**కూకట్‌పల్లి, న్యూస్‌టుడే:** జేఎన్‌టీయూ ప్రవేశాల విభాగంలో మంగళవారం బీఫార్మసీ కౌన్సెలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన ఈ కౌన్సెలింగ్‌లో మొదటిరోజు మొత్తం 480 మంది విద్యార్థులకు గాను 438 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరి ధ్రువపత్రాలను ఉద్యోగులు పరిశీలించారు. బుధ, గురువారాల్లో కూడా ఈ కౌన్సెలింగ్ కొనసాగుతుందని ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ చెప్పారు.

# ఐటీ విభాగం సీఎస్ఈలో విలీనం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ప్రత్యేకంగా పీజీ కోర్సులతో నిర్వహిస్తున్న డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని(డీఐటీ)ను జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలోని సీఎస్ఈలో విలీనం చేశారు. వాస్తవంగా గతంలో ఇన్ఫర్మేషన్ సైన్స్ అండ్ టెక్నాలజీ(ఐఎస్‌టీ), స్కూల్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఎస్ఐటీ), కళాశాల వేర్వేరుగా నడిచేవి. 2022 డిసెంబర్‌లో ఎస్ఐటీ, ఐఎస్‌టీని కళాశాలలో విలీనం చేయగా.. ఎస్ఐటీ పరిధిలోని డీఐటీ మాత్రం ప్రత్యేకంగానే కొనసాగుతూ వచ్చింది. దీన్ని కూడా కళాశాలలో కలిపేందుకు గతంలోనే ప్రతిపాదన ఉన్నప్పటికీ.. పెద్దగా ఈ అంశంపై ఎవరూ ప్రత్యేక దృష్టి సారించలేదు. ఇటీవల దీనిపై చర్చించిన అధికారులు విలీనానికి మొగ్గు చూపారు. ఈ మేరకు మంగళవారం రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు డీఐటీని కళాశాలలో విలీనం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఇప్పటివరకు ప్రత్యేకంగా నడుస్తున్న డీఐటీ పరిధిలోని 3 ఎంటెక్, ఒక ఎంసీఏ పీజీ ప్రోగ్రామ్స్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో కలవనున్నాయి. దీంతో కళాశాలలో ఇప్పటికే నడుస్తున్న రెండు ఎంటెక్ ప్రోగ్రామ్స్‌తో కలిపి మొత్తం వీటి సంఖ్య ఐదుకు చేరనుంది.

# సాంకేతిక ఫలాలు మానవాళికి మేలు చేయాలి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: సాంకేతిక ఫలాలు మానవాళి మనుగడకు ప్రయోజనం చేకూర్చాల్సిన అవసరం ఉందని కాకినాడ జేఎన్‌టీయూ మాజీ వీసీ డాక్టర్ జి.తులసీరాందాస్ అన్నారు. జేఎన్‌టీయూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్(ఐఈఈఈ) పవర్ అండ్ ఎనర్జీ స్టూడెంట్స్ చాప్టర్ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలలో జరిగిన ఐఈఈఈ దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. సాంకేతికంగా చోటుచేసుకుంటున్న విప్లవాత్మక మార్పులు, సరికొత్త పరిజ్ఞానం తదితర అంశాలపై ఆయన మాట్లాడారు. ఐఈఈఈ కార్యకలాపాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ఈఈఈ అధినేత ఫణిశ్రీ, డాక్టర్ కె.నాగసుజాత తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కాకినాడ జేఎన్‌టీయూ మాజీ వీసీ తులసీరాందాస్

# జేఎన్టీయూహెచ్ క్యాంపస్ సందర్శన

**నవతెలంగాణ-కేపీహెచ్‌బీ**

మధ్యప్రదేశ్ నుండి వచ్చిన 33 మంది సభ్యుల బృందం, భూగర్భ జలాల రీఛార్జ్ టెక్నిక్స్, నిర్వహణ నిర్దిష్ట శిక్షణా కార్యక్రమంలో భాగంగా గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా జల వనరుల అభివృద్ధి విభాగం అధికారులు నిర్వహించిన కృత్రిమ భూగర్భ జలాల రీఛార్జ్ నిర్మాణాల క్షేత్ర సందర్శనలో భాగంగా మంగళవారం కూకట్‌పల్లిలోని జేఎన్టీయూహెచ్ క్యాంపస్‌ను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జేఎన్టీయూహెచ్ క్యాంపస్‌లోని వివిధ ప్రదేశాలలో అనేక కృత్రిమ భూగర్భ జలాల రీఛార్జ్ నిర్మాణాలను కలిగి ఉందని తెలిపారు. సెంటర్ ఫర్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజినీరింగ్, ఫ్యాకల్టీ ఆఫ్ వాటర్ రిసోర్సెస్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. వి. ఎస్.ఎస్. గిరిధర్, జేఎన్టీయూహెచ్ క్యాంపస్‌లో నిర్మించిన వివిధ రీఛార్జ్ నిర్మాణాలను, కార్యక్రమంలో పాల్గొన్న వారికి చూపించి, వాటి



సాంకేతిక అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత నిర్దిష్ట శిక్షణా కార్యక్రమాన్ని రాజీవ్ గాంధీ మిషన్ ఫర్ వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్, పీఆర్ అండ్ ఆర్‌డి విభాగం, మధ్యప్రదేశ్ ప్రభుత్వం స్పాన్సర్ చేస్తోందన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో సహాయపడే క్యాంపస్‌ను జీరో డిశ్చార్జ్ క్యాంపస్‌గా మార్చడానికి జేఎన్టీయూహెచ్ కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జి. నరేష్, జల వనరుల అభివృద్ధి అధ్యాపకులు, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

# UGC approves 101 varsities for online

NEW DELHI

THE University Grants Commission (UGC) has officially recognized 101 universities and 20 Category-1 institutions to offer Open and Distance Learning (ODL) programmes for the academic year 2025-26, with the session beginning in July-August 2025. In addition, 113 universities have been approved to provide online courses, while 13 institutions will offer specialized online learning (OL) programmes. This announcement comes after the UGC invited applications from eligible Higher Educational Institutions (HEIs) under the UGC (Open and Distance Learning Programmes and Online Programmes) Regulations, subsequent amendments. the regulatory and quality granted recognition to run line courses for the upcomi

As per the 578th Commi tral, State, and Private Uni prior approval or NOC fro dergraduate, postgraduate, ploma programmes in Ma Applications, and Travel & or online mode. However, versities must continue to recommendation, or NOC offering such programmes.